## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | సోమవారం 1 జులై 2024 | పేజీలు : 4 వేల : రూ.2


## ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

**శంకరపట్నం,జూన్ 30(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ఆముదాలపల్లిలో ఆదివారం కూరగాయల సంత జరుగుతుంది ఈ క్రమంలో రాజాపూర్ గ్రామానికి చెందిన తొట్ల రాజయ్య కూరగాయలు విక్రయిస్తుండగా వీణవంక వైపు వెళుతున్న ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టగా తొట్ల రాజయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అక్కడున్న స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించడంతో క్షతగాత్రున్ని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## భారత జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని నరేంద్ర మోదీ



**మన వార్త** కప్ గెలిచిన భారత జట్టుపై ప్రశంసల వర్షం కురుస్తోంది. రాజకీయ, సినీ, క్రీడా రంగాలకు చెందిన వారు టీమిండియా ప్రదర్శనను కొనియాడుతూ సోషల్ మీడియాలో పోస్టులు చేశారు.అయితే, ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం స్వయంగా ఫోన్ చేసి భారత జట్టు సభ్యులతో విజయానందాన్ని పంచుకొన్నారు. రోహిత్ శర్మ కెప్టెన్సీతోపాటు అతడి అద్భుత కెరీర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా ఫైనల్ మ్యాచ్‌లో కోహ్లీ ఆడిన తీరును కొనియాడారు. ఆఖరి ఓవర్ వేసిన హార్దిక్ పాండ్యాను, అద్భుత క్యాచ్ అందుకున్న సూర్యకుమార్‌ను, ఆపద్బాంధవుడిగా జట్టును ఆదుకొన్న బుమ్రాను మోదీ అభినందించారు. టీమిండియాకు ఎనలేని సేవలందించిన కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 'భారత జట్టుతో మాట్లాడి వారి స్ఫూర్తిదాయక విజయాన్ని అభినందించారు.

## మంత్రివర్గ విస్తరణ జూలై మొదటి వారంలోనే...



**మన వార్త** పీసీసీకి కొత్త అధినేత నియామకం, మంత్రివర్గ విస్తరణ జూలై మొదటి వారంలోనే ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ రెండు అంశాలపై పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పార్టీ ఇతర ముఖ్యనేతలతో అధిష్ఠానం ఇప్పటికే చర్చించి నిర్ణయానికి వచ్చింది. ఈ నేపథ్యంలో జూలై మొదటి వారంలోనే పీసీసీ కొత్త అధ్యక్షుడితోపాటు మంత్రివర్గ విస్తరణ ఉండవచ్చని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. జూలై 2 లేక 4వ తేదీన మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉన్నదని ఈ వర్గాలు కచ్చితంగా చెప్తున్నాయి. ఈ రెండు రోజుల్లో మంచి ముహూర్తం ఉండటంతో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కొత్త అధ్యక్షుని ప్రకటన ఉండవచ్చని అంటున్నారు. జూలై 2వ తేదీ ఏకాదశి మంచి ముహూర్తమే అయినప్పటికీ ఆ రోజు మంగళవారం కావడంతో దీని కంటే 4వ తేదీన త్రయోదశి, గురువారం ఇంకా బాగుంటుందనే అభిప్రాయం వ్యకమైనట్టు సమాచారం. జూలై 6 నుంచి ఆషాడ మాసం ప్రారంభం కానుండటంతో ఆ లోగానే మంత్రివర్గ విస్తరణ జరగాలని పార్టీ పెద్దలు భావిస్తున్నట్టు తెలిసింది.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ




**శంకరపట్నం,జూన్ 30(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండల పరిధిలోని మెట్పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, గద్దపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ గురించి అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన రైతులందరూ వారి యొక్క అభిప్రాయాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార ఆడిట్ అధికారి మనోజ్ కుమార్,నోడల్ అధికారి శ్రీనివాస్,వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,సంఘం అధ్యక్షులు పొద్దుటూరి సంజీవరెడ్డి,గుర్రాల తిరుపతి రెడ్డి, కార్యదర్శి శనిగరపు సదయ్య,మాజీ అధ్యక్షులు కాల్వ పాపిరెడ్డి,డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సొసైటీ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు..



**జమ్మికుంట, జూన్ 30( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ పుట్టినరోజు వేడుకలు అభిమానులు,నాయకులు ఘనంగా నిర్వహించారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వుండాలని, మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మంచముఖ అంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. అనంతరం గాంధీ చౌరస్తా లో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పనికారి రమేష్, కొలువురి సురేష్, పొనగంటి రాము, మహమ్మద్ రఫీ, శ్రీకాంత్, పోతర వేణి సునీల్ ,పొనగంటి సాత్విక్, పసుల బన్నీ, చింతల తిరుపతి ,దేవి ,అంజలి, కొలుగూరు నరేష్, బోదాస్ సమ్మయ్య, సాయి, మేకల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకే ఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా రాజశేఖర్...





**మంచిర్యాల్ జూన్ 30 ( మన వార్త ప్రతినిధి)** టీబీజీకే డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా మందమర్రి మార్కెట్ ఏరియా కు చెందిన ఓ రాజశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన నియమిస్తూ ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తిలు ఉత్తర్వులు జారీ చేశారు. మూడున్నర దశాబ్దాలకు పైగా సింగరేణి కార్మిక ఉద్యమంలో మడమతి పని పోరాటం చేసిన నేతగా రాజశేఖర్ కు కార్మిక రంగంలో మంచి గుర్తింపు ఉంది. సింగరేణిలో ఒకప్పుడు క్రాఫ్ట్ సంఘాల ఐక్యవేదిక సాజక్ ఏర్పాటులో ఆయన కీలక పాత్ర కూడా పోషించి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కూడా పనిచేశారు. ట్రేడ్స్ మెన్ యూనియన్ లో కూడా ఆయన ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా ఓ రాజశేఖర్ మాట్లాడుతూ తమ ముందు ఉన్న ప్రధాన సమస్య బొగ్గు బావల వేలంపాటని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి పై కుట్ర చేస్తున్నాయని తెలిపారు. వేలం పాటలు రద్దు చేసే వరకు మడమతి పని పోరాటాలు చేస్తామని చెప్పారు కార్మికుల హక్కులతో పాటు సింగరేణి భవిష్యత్తు కోసం ఎలాంటి త్యాగాల కైనా సిద్ధంగా ఉంటామని చెప్పారు. తెలంగాణలోని ఆరు జిల్లాలో విస్తరించి ఉన్న సింగరేణి సంస్థ మనుగడ అభివృద్ధి కోసం సింగరేణికే బొగ్గు బ్లాగులు కేటాయించాలని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు సకలజనుల సమ్మె చేసి స్వరాష్ట్రాన్ని ఏ విధంగా సాధించాము అదే తరహాలో బొగ్గు బావల వేలం పాటలకు వ్యతిరేక ఉద్యమం వస్తుందని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పది ఒక కట్టబెట్టిన అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఈ పదవి రావడంతో రాజశేఖర్ అనుచరులు అభిమానులు ఆదివారం మందమర్రు స్వీట్లు పంపిణీ చేశారు.

## చందుర్తి మండల సర్వసభ్య సమావేశం



**చందుర్తి మండల్, జూన్ 30 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** చందుర్తి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బైరగోని లావణ్య రమేష్ అధ్యక్షతన జరిగిన చందుర్తి మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ తో కలిసి జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ- రాఘవరెడ్డి పాల్గొన్నారు ప్రజా సమస్యలపై చర్చించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఎంపీపీగా, జెడ్పీటీసీగా చందుర్తి మండల సర్వసభ్య సమావేశం హాజరై 18 సంవత్సరాలు తర్వాత ఎమ్మెల్యే హోదాలో అడుగుపెట్టడం చాలా సంతోషంగా ఉందని తన అనుభవాలను నెమరువేశారు ప్రభుత్వ స్థలంలో ఎస్సీ హాస్టల్ నిర్మిస్తామని మిగతా స్థలంలో ఇల్లు లేని నిరుపేదలకు స్థలం కేటాయించి ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు అందిస్తామని కొనియాడారు.చందుర్తి -మొత్కరావుపేట అటవీ దారి రోడ్డును 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు అనంతరం అరుణా రాఘవరెడ్డి తో కలిసి వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. అధికారులు ప్రజాప్రతినిధులు మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు వివిధ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయంటూ జోగాపూర్ ఎంపిటిసి మేకల గణేష్ గుర్తు చేయగా విద్యుత్ అధికారులు తక్షణమే పరిష్కరించాలని సూచించారు అనంతరం మండల ప్రజా పరిషత్ సభ్యుల పదవి కాలం పూర్తవుతున్న సందర్భంగా వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి నాగం కుమార్, వైస్ ఎంపీపీ మాందాల అబ్రహం, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్ రావు, పాక్స్ చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, కిషన్ రావు, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్, ఎంపీటీసీ లు, ఎంపిఓ ప్రదీప్, అధికారులు పాల్గొన్నారు.

## ధరణి లాగిన్ పై

### మరికొన్ని సంస్కరణలు చేపట్టేందుకు కార్యాచరణ



భూ సమస్యల పరిష్కార బాధ్యతలను తహసీల్దార్లు- సంయుక్త సబ్ రిజిస్ట్రార్లు నిర్వహిస్తున్నారు. అయితే రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు రిజిస్ట్రేషన్ల సేవలతోనే వారి సమయం గడిచిపోతోంది. భూ సమస్యలు ఇతర ప్రొటోకాల్ సేవల పరిశీలన పనులు భారంగా మారుతున్నాయి. భూ సమస్యల పరిష్కారంలో వేగం తగ్గిపోతోంది. ఈ క్రమంలోనే మండల స్థాయిలో పనిని విభజించి సమస్యల పరిష్కారాన్ని సులభతరం చేయాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఇందులో భాగంగా ధరణి రిజిస్ట్రేషన్లను డిప్యూటీ తహసీల్దార్లకు అప్పగించి, కార్యాలయ నిర్వహణ, సమస్యల పరిష్కారం ఇతర అధికారిక విధులు, కార్యాలయ పర్యవేక్షణ అధికారాన్ని తహసీల్దార్లక అప్పగించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇది అమలైతే తహసీల్దార్లకు మాత్రమే ఉన్న ధరణి లాగిన్‌ను డిప్యూటీ తహసీల్దార్లకు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. భూ సేవలే కాకుండా ధ్రువీకరణ పత్రాలు, ప్రకృతి విపత్తుల నిర్వహణ, విచారణలు, పంచనామాలు, ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపిక వంటి 36 రకాల సేవలను తహసీల్దారు కార్యాలయమే నిర్వహిస్తుంది. ఈ క్రమంలో రెవెన్యూశాఖ కీలక సంస్కరణలను తీసుకురావాలని భావిస్తోంది. ధరణి పోర్టల్ లాగిన్లను తహసీల్దార్లతోపాటు డిప్యూటీ తహసీల్దార్లకు పూర్తిస్థాయిలో ఇచ్చేముందు కొన్ని జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టు కింద నడిపించి పరిశీలించాలని నిర్ణయించినట్లు తెలిసింది. కొద్ది రోజుల్లోనే దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి.

# భారత్ గెలుపుపై చందుర్తిలో సంబరాలు



**చందుర్తి మండల్, జూన్ 30 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** భారత్ టీ20 వరల్డ్ కప్ గెలవడంతో చందుర్తి మండల కేంద్రంలో క్రికెట్ అభిమానులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. 17 ఏళ్ల తర్వాత రెండో టీ20 టైటిల్ను గెలిచిన టీమ్ ఇండియాకు శుభాకాంక్షలు తెలిపారు. చందుర్తి మండలంలో టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో సౌతాఫ్రికాపై టీమిండియా తన విజయం సాధించడం పట్ల చందుర్తి మండల కేంద్రంలో గ్రామస్థులు క్రికెట్ అభిమానులు సంబరాలు జరుపుకొన్నారు. టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అభిమానులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## భారత్ టీ20 వరల్డ్ కప్ గెలవడంతో సనసభ్యులు ఆది శ్రీనివాస్ హర్షం వ్యక్తం



**వేములవాడ, జూన్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు:)** భారత్ టి-20 క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్లో భారత్ ఘన విజయం పట్ల ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. 17 ఏళ్ల నిరీక్షణ తరువాత టీ -20 వరల్డ్ కప్ లో భారత్ విజయం పట్ల తనకు సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఈ సందర్భంగా కెప్టెన్ రోహిత్ బృందానికి అభినందనలు తెలిపారు. భారత్ టి -20 ప్రపంచ కప్ గెలవడం పట్ల దేశ ప్రజలకు , క్రికెట్ అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం రేపటి భవిష్యత్ క్రీడాకారులను మరింత ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందని ఆకాక్షించారు. చందుర్తి మండల కేంద్రంలో క్రికెట్ అభిమానులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. 17 ఏళ్ల తర్వాత రెండో టీ20 టైటిల్ను గెలిచిన టీమ్ ఇండియాకు శుభాకాంక్షలు తెలిపారు. చందుర్తి మండలంలో టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో సౌతాఫ్రికాపై టీమిండియా తన విజయం సాధించడం పట్ల చందుర్తి మండల కేంద్రంలో గ్రామస్థులు క్రికెట్ అభిమానులు సంబరాలు జరుపుకొన్నారు. టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అభిమానులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# రాజన్న ఆలయ ఉద్యోగుల పదవి విరమణ..



వేములవాడ, జూన్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు): రాజన్న ఆలయ లో వివిధ హోదలో విధులు నిర్వర్తించి పదవి విరమణ అయిన ఉద్యోగులు డి.శేఖర్ ఎలక్ట్రికల్ ఏ ఈ,కొంటికర్ల రామయ్య శర్మ హార్మోనిస్ట్ ,బొడుసు నర్సయ్య జూనియర్ అసిస్టెంట్, పి.శివరాజ్ జూనియర్ అసిస్టెంట్, జి.లింగయ్య స్కావెంజర్,లను ఈఓ రామకృష్ణ శాలువతో సత్కరించారు అనంతరం ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సంకేపల్లి హరికిషన్ ,గౌరవ అధ్యక్షుడు సిరిగిరి శ్రీరాములు ,కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ ,ఈ ఈ రాజేష్ ,అరుణ్,సురేష్,పెంట శ్రీను ,ఎడ్ల శివ తదితరులు పాల్గొని శాలువలతో సత్కరించారు.

# చుందుర్తి లో క్రికెట్ అభిమానుల సంబరాలు



**చందుర్తి మండల్, జూన్ 30 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** 20 20 వరల్డ్ కప్ లో భారత్ ఫైనల్ లో ఘనవిజయాన్ని సాధించిన సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం ప్రధాన బస్టాండ్ కూడలి వద్ద నుండి జాతీయ జెండాలతో జయహో భారత్ జయహో టీమ్ ఇండియా అంటూ యువకులు క్రీడాకారులు,గ్రామంలో ర్యాలీ నిర్వహించి దేశ భక్తి చాటుకున్నారు.. బస్టాండ్ చౌరస్తాలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు... ఈ సందర్భంగా చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ... విదేశీ గడ్డపై విశ్వవిజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది అన్నారు... ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు ఎండీ జాకీర్,వెంకీ , యాకుబ్, కైర తిరుపతి,లింగం,పిట్టల బాబు,యువకులు హరి,రాంబాబు,సూర్య, సిరికొండ తిరుపతి,సిరి, తో పాటు క్రీడాభిమానులు పాల్గొన్నారు..

# దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి



**పటాన్ చెరువు, జూన్ 30 (మన వార్త ప్రతినిధి డి.రాము):** దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో ఇస్నాపూర్ స్తానిక ప్రభుత్వ పాఠశాలలో మడపటి రవికుమార్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది నవభారత్ నిర్మాన్ యువసేన అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో దివ్యాంగుల సముచిత స్థానం కల్పించాలని అలాగే వారి హక్కుల కోసం మరియు సమస్యల పరిష్కారం కోసం చట్టసభల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి రిజర్వేషన్లు కల్పించాలని కోరడం జరిగింది 2016 చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలుపరిచి వారిని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అబ్బార్ సాబ్ లింగయ్య మహేష్ సంపత్ శేఖర్ లక్ష్మి పద్మ అంబ బాయి తదితరులు పాల్గొనడం జరిగింది.

# అనారోగ్యంతోబాధపడుతున్నమహిళకు ఎల్ఓసి అందజేత



**గంభీరావుపేట జూన్ 30 మన వార్తా ప్రతినిధి** ఈ రోజు గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మంగలిపల్లి నర్సింలు కూతురు శిరీష అనే అమ్మాయి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి గారు మరియు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారు మానవ హృదయంతో స్పందించి చిన్నారి చికిత్స కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించిన ని ఇ రోజు మండల అధ్యక్షులు యుండి హమీద్ గారి,మరియు పట్టన అధ్యక్షులు పాపగారి రాజు గారి అద్వార్యంలో, శిరీష కు అందించడం జరిగింది, ఇ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లొ ఎవరికి ఆపద వచ్చినా లేద తెలియ వచ్చిన మా కాంగ్రెస్ ప్రభుత్వం వెన్ను దన్నుగా నిలిచి ప్రజల కష్టసుఖాల్లో మా పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుంటారు, శిరీష అనారోగ్యం ఉన్న విషయం హమీద్ ద్వారా తెలుసుకున్నాక కేవలం 48 గంటల లోపే మా కాంగ్రెస్ పార్టీ ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్ల ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి , వెనువెంటనే స్పందించి సియం సహాయ నిది నుండి శిరీష ఆరోగ్య నిమిత్తం వైద్య ఖర్చులకు అక్షరాల 2,50,000/-రెండులక్షల యబది వేల రూపాయల , ని శిరీష మెరుగైన చికిత్స కోసం కృషి చేసినా, మా కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు,గత పదేళ్ల దొర పాలనలొ ఇటువంటి సహకారం లేకుండే, 420 హామీలిచ్చి ప్రజల ఓట్లు దండుకొని గెలిచిన కెటిఆర్ గారు ఒక్క సారైనా ప్రజల కష్టసుఖాలను గుర్తించలేదు వారికి పదవుల మీద ఉన్న పట్టింపులు ప్రజల జీవితాలపై ఉండదు,కెసిఆర్ కు కుటుంబం అంటే తనకు భజన చేస్తూ ఉన్నవారె తన వారు, కాని కాంగ్రెస్ పార్టీ సింయ రేవంత్ రెడ్డి గారి కుటుంబం అంటే ఇ తెలంగాణ యావత్ ప్రజలే తన కుటుంబ వారసులు గా ఆదరించె గొప్ప మనసున్న నాయకుడు రేవంతన్న గారు అని కొనియాడారు, ఇ సందర్భంగా శిరీష తండ్రి నర్సింలు మాట్లాడుతూ, నా పరిస్తితులను అర్థం చేసుకొని నాకు అందించిన సహకారం మరువలేనిది దీనికి కాంగ్రెస్ పెద్దలకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# మైనర్లు వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులే ....




**వేములవాడ, జూన్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వాహనదారులకు వేములవాడ డిఎస్పీ నాగేంద్ర చారి హెచ్చరిక జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో మైనర్ డ్రైవింగ్ 102, విత్ ఔట్ డ్రైవింగ్ లైసెన్స్ 194, సెల్ ఫోన్ డ్రైవ్ 156, విత్ ఔట్ నెంబర్ ప్లేట్: 241, డ్రంక్ అండ్ డ్రైవ్ 126, ఓపెన్ డ్రింకింగ్ 124 విత్ ఔట్ హెల్మెట్ 280, మొత్తం: 1223 కేసులు చేసినట్లు డిఎస్పీ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే ఇకపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడుతాయని, వారి భద్రత తల్లిదండ్రుల బాధ్యతే అని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే ఇక నుండి నడిపిన వారితో పాటు వాహన యాజమానులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. అట్లాగే డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకపోవడం, నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చేయడం, సగం సగం నెంబర్ ప్లేట్లు కలిగి ఉండటం మద్యం త్రాగి వాహనాలు నడిపితే మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఆగని అక్రమ నిర్మాణాలు



**పటాన్ చెరువు,జూన్ 30(మన వార్త ప్రతినిధి డి.రాము):** ఇస్నాపూర్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి,పంచాయతీ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలకు గతంలోనే నోటీసులను జారీ చేశారు, గోడలకు అంటించిన నోటీసులను నిర్మాణదారులు తొలగించి నిర్మాణాలు యధావిధిగా సాగిస్తున్నారు, పొందిన అనుమతి ఒకటైతే దానికి విరుద్ధంగా కట్టే కట్టడం మరొకటి ఎవరేం చేస్తారులే అనే ధీమాతో వ్యవహరిస్తున్నారు అక్రమ నిర్మాణదారులు, అధికారుల అండదండలతోనే అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయనే అపవాదు మూట కట్టుకుంటున్నారు, దీనికి నిదర్శనంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలు కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నాయి, ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు చేపట్టి పారదర్శకతను నిరూపించుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉందని స్థానికులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



Office Of The GramaPanchayat -Isnapur

"నోటీసు"

# విజయవంతమైన వాసవి క్లబ్ వేములవాడ డివైన్



**వేములవాడ జూన్ 30(మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)** వేములవాడ పట్టణంలో ఆదివారం రోజున వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశానుసారం డాన్ టు డస్క్ ( సూర్యోదయం నుండి సూర్యాస్తమయం సేవలు) కార్యక్రమంలో భాగంగా శ్రీ రాజరాజేశ్వర మినీ వైశ్య సత్రంలో ఏడు రకాల సేవ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చేతి కర్రలు, వీధి వ్యాపారులకు గొడుగులు, విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు, ట్రాఫిక్ కానిస్టేబుల్ లకు మాస్కులు మరియు శాలువా తో సత్కారం, 1000 లీటర్ల వాటర్ ట్యాంకులు రెండు స్కూల్స్ కి మరియు పదిమంది నూతన సభ్యులను చేర్పించడం జరిగింది. మరియు నేత్ర అవయవ దానం కోసం అంగీకార పత్రాలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవియన్ వైభవం సేవ శిరోమణి గుండ ప్రకాష్ రావు , విశిష్ట అతిథిగా వాసవియన్ నరాల శ్రీనివాస్ వైస్ గవర్నర్, రీజియన్ చైర్ పర్సన్ వంగల కిరణ్ కుమార్, రీజియన్ సెక్రటరీ సిద్ధంశెట్టి వేణు, జోనల్ చైర్పర్సన్ కొమురవెల్లి సంతోష్ కుమార్, అధ్యక్షులు దైతా సంపత్ కుమార్, సెక్రెటరీ శ్రీకర్ గుప్త, క్యాషియర్ ఎర్రవల్లి గణేష్, మరియు పట్టణ ప్రముఖులు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# కేపీఎల్ 5 విజేతగా యంగ్ ఫైటర్స్



**శంకరపట్నం,జూన్ 30(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కేశవపట్నం పాఠశాల హైస్కూల్ మైదానంలో సుమారు 30 రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరగగా,,కేశవపట్నం ప్రీమియర్ లీగ్5 విజేతగా యంగ్ ఫైటర్స్, రన్నర్ గా క్లాసిక్ వారియర్స్ నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై లక్ష్మారెడ్డి హాజరయ్యారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, క్రీడా భావాన్ని పెంపొందించుకోవాలని ఎస్సై సూచించారు. విజేతలకు కేశవపట్నం ఎంపీటీసీ2 ఏనుగుల అనిల్ బహుమతులు స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గాజుల శ్రీనివాస్,వంగోజు సంపత్, పూరెల్ల ప్రశాంత్,బొంగోని మధుకర్,బీసీ సంఘం మండల అధ్యక్షులు బొంగోని అభిలాష్ గౌడ్,ఆదర్శ యూత్ అధ్యక్షుడు చెరుకు శివకుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



**వేములవాడ జూన్ 30 ( మన వార్తా ప్రతినిధి )**

రాజన్న సిరిసిల్ల వేములవాడ పట్టణంలో గీత విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం (1998-1999 బ్యాచ్) ఆదివారం మహదేవ్ ఫంక్షన్ హాల్ లో అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించారు. పాఠశాలలో ఆనాటి జరిగిన స్మృతులను నెమరు వేసుకుంటూ... ఒకరితో ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని అందరి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో పండగ వాతావరణం నెలకొంది. ముందుగా గీత విద్యా సంస్థల కరస్పాండెంట్ ఆయాచితుల రాంప్రసాద్ చిత్రమటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్,భాను ప్రకాష్,విద్యార్థులు సీఐ (ఆర్)సంపత్ కుమార్, వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, లయన్స్ క్లబ్ వేములవాడ పట్టణ అధ్యక్షుడు కట్కం శ్రీనివాస్, కీర్తి కిషోర్ కుమార్, రైకన్నపేట క్రాంతి కుమార్, మల్యాల ఉపేందర్, పండుగ తిరుపతి, పిట్టల మధు, రాజేంద్రప్రసాద్,నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,కనుకయ్య, బండారి అనిల్ కుమార్, దైత సతీష్ కుమార్, సుమ,సంధ్య,వరలక్ష్మి,సునీత,పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల శ్రమదానం...

**శంకరపట్నం,జూన్ 30( మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

మండల కేంద్రం కేశవపట్నంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆటో యూనియన్, అంబేద్కర్ చౌరస్తా కేశవ ఆటో యూనియన్లు సంయుక్తంగా కేశవపట్నం రహదారిపై పంపు లైన్ల కోసం తవ్వి వదిలిపెట్టిన కాలువల వల్ల వాహనాలకు కలుగుతున్న ఇబ్బందితో ఆటో డ్రైవర్లు సుంకరి కిషోర్,ముజ్జు ల సౌజన్యంతో సిమెంటు, కంకర,ఇసుకతో రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాదు. గత ఐదేళ్ల పాలనలో గ్రామపంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్యం వహించారన్నారు. ఈనాటి ప్రత్యేక అధికారుల పాలనను సైతం చూసి ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఆశించక అంబేద్కర్ చౌరస్తా నుండి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల వరకు మళ్లీ ఒకసారి ఆ కాలువలను పూడ్చామమని ఆటో డ్రైవర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకరి కిషోర్,దొమ్మటి వెంకటస్వామి,పరమేశ్వర్, గడ్డం శ్రీకాంత్,రషీద్ బస్టాండ్ యూనియన్ సభ్యుడు,ముజ్జు తదితరులు పాల్గొన్నారు.




## వేములవాడ ఆర్టీసీ డిపో లో ఉత్తమ ఉద్యోగులకు సన్మానం..



**వేములవాడ, జూన్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వేములవాడ డిపో మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం లక్షే లక్ష్యం ప్రోగ్రాం లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులను సన్మానించారు అలాగే, ఇందులో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు శనివారం బహుమతులు ప్రధానం చేశారు. అకాడమీ కెరియర్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతిలో 10/10 జీపీఏ, ఇంటర్మీడియట్లో 1000 మార్కుల గాను 967 మార్కులు సాధించిన ఉద్యోగస్తుల పిల్లలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా సంస్థ కార్యక్రమాలు నిర్వహించి అందులో పాల్గొన్న ఉద్యోగుల పిల్లలను, ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వేములవాడ డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ , టిఐ సత్యనారాయణ, ఏ ఎం ఎఫ్ శ్రీరామ్ చందర్, ఉద్యోగులు సిబ్బంది సెక్యూరిటీ హెడ్ గార్డ్, పి సి ఎస్ రావు ,మెకానికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చుంచుపల్లి మండలం గాంధీ కాలనీలో ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 30 ( మన వార్త ప్రతినిధి ఫాల్గుణ)**

భద్రాద్రి కొత్తగూడెం చుంచుపల్లి మండలం గాంధీ కాలనీలో ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమం మూడోసారి ప్రధానమంత్రి అయిన సందర్భం గా మొట్టమొదటి మంకీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దేశంలో ముఖ్యంగా వ్యవసాయం, కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయటంలో కేంద్ర ప్రభుత్వం చేయుత ఇస్తుందని, అదేవిధంగా క్రీడలను, యోగా ద్వారా ప్రోత్సహించడంలో ముందంజలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు సందేశంలో తెలియపరిచారు. ప్రతి తల్లి పేరు మీద జన్మనిచ్చిన తల్లి పేరుమీద ప్రతి ఒక్కరూ ప్రతి మొక్కను పెంచాలని పర్యావరణాన్ని పరి రక్షించవచ్చని తెలియజేశారు. గిరిజన వీరులను స్మరించుకుంటూ గిరిజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ టీ. నరేంద్రబాబు, బిజెపి ఓబీసీ మాజీ జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, సుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరావు, బీజేపీ సీనియర్ నాయకులు ఆదిమూలం రాములు, ఆర్ఎస్ఎస్ నేత జనపరెడ్డి గోపికృష్ణ , మండల ప్రధాన కార్యదర్శి పెరబోయిన నరసింహ రావు, ఓబిసి సుజాత నగర్ మండల అధ్యక్షులు ఉబ్బన పెల్లి వినీల్ కుమార్, భవాని, రామారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బీ జే పీ నాయకులు ..



**జమ్మికుంట, జూన్ 30( మన వార్త ప్రతినిధి):**

మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజేపి నాయకులు వీక్షించారు. కేంద్రంలో ప్రభుత్వం మూడవసారి ఏర్పడిన అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనకి బాత్ కార్యక్రమ%శీ%లో ఆదివారం మాట్లాడారు. ప్రపంచంలో వాయువుకు వెలగట్టలేనిది, కొనలేనిది ఏదైనా ఉందంటే అవి చెట్లేనని, వాటిని కాపాడడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, చెట్లను పెంచే బాధ్యత బిజెపి కార్యకర్తలుగా మనము ముందుండాలని సూచించారు. ప్రపంచ దేశాలు యోగ పై భారత్ వైపు చూస్తున్నాయని చెప్పారు. భారత్ లో నిరుద్యోగం లేకుండా మేకింగ్ ఇండియా పేరుతో ఉపాధి చూపిస్తూ వ్యర్థ పదార్థాలతో బయో టెక్నాలజీ వ్యవస్థను రూపొందించాలని భారత ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రసంగాన్ని వీక్షించిన వారిలో జమ్మికుంట పట్టణంలోని మొతలగూడెం లో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పోలింగ్ అధ్యక్షుడు పొనగంటి రవి (పి జె ఆర్), నాయకులు కైలాసకో టీ గణేష్, ఆకుల పోచయ్య, చంద మహేందర్, చిట్టి బుచ్చన్న, పొన్నగంటి ప్రశాంత్, మల్లయ్య, సిరియాల విజయ్, భువనగిరి ఉదయ్ తదితరులు వున్నారు.

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**గజ్వేల్ జూన్ 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద వాసవి సేవా సమితి, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్,సీనియర్ నాయకుడు నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహా దానం అని ఆర్యవైశ్య నాయకులు కీర్తి శేషులు దూబకుంట నాగభూషణం వర్ధంతి సందర్భంగా వారి కుమారులు రుక్మయ్య , లచ్చులు కుటుంబ సభ్యుల సౌజన్యంతో దాదాపు 300 మందికి అన్నదానం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ,ఐ వి ఎఫ్ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్, దొంతుల సత్యనారాయణ, రుక్మయ్య, లచ్చులు, గందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేస్తాం



**గజ్వేల్ జూన్ 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని పిసిసి కార్యదర్శి బండారు శ్రీకాంత్ రావు పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని జాలిగామలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూ 2 లక్షల పంట రుణమాఫీతో సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతల పక్షపాతిగా నిలుస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తుండగా, జీర్ణించుకోలేని ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపిలు విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఏమీ చేయలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను చూసి ఆయా పార్టీలకు చెందిన నేతలు పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. అంతేకాకుండ

## శాకాహార సమాజ నిర్మాణానికి పత్రీజీ చేస్తున్న కృషి అభినందనీయం..

**– ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి, జూన్ 30( మన వార్త ప్రతినిధి):**

ప్రజలకు ధ్యానం అందించడంతో పాటు శాకాహార సమాజ నిర్మాణానికి పత్రీజీ చేస్తున్న కృషి అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలో సింగరేణి వేడుకల మందిరంలో పిరమిడ్ స్పిరుచ్యువల్ సొసైటీ మూవ్ మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ధ్యాన మహా సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, సభనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు .ప్రజలకు ధ్యానం అందించడంతో పాటు శాకాహార సమాజ నిర్మాణానికి పత్రీజీ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. సామాన్య ప్రజల్లో అధ్యాత్మిక చైతన్యం వస్తే, భారతదేశం విశ్వ గురువు అవుతుందన్నారు. ఎంతోమంది గురువులు, మునులు, మహానుభావులు దేశానికి ఆధ్యాత్మికత అనే గొప్ప సంపదని ఇచ్చారని గుర్తుచేశారు. ధ్యానానికి మించిన సంపదలేదని, నిత్యం ధ్యానం మానసిక ప్రశాంతాత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, ప్రజలు ఉన్నారు.